ఆకాశవాణి, హైదరాబాద్

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 14.08.2024 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడవ విడత రుణ మాఫీని ఖమ్మం జిల్లా వైరాలో రేపు ప్రారంభిస్తారు.
2. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం అమెరికా, దక్షిణ కొరియా పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ఈ ఉదయం హైదరాబాద్ చేరుకుంది.
3. రాష్ట్రంలోని పేదలకు ప్రధానమంత్రి ఆవాస యోజన కింద గృహాలను అందించేందుకు చేపట్టే సర్వేలో భాగస్వామ్యం కావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.
4. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వెయ్యి 37 మందికి ధైర్యసాహసాల ప్రదర్శన పురస్కారాలను కేంద్రం ప్రకటించారు.

-----------

**రుణమాఫీ- సీఎం**

రాష్ట్రంలో 3వ విడత రుణమాఫీ రేపు ప్రారంభమవుతుంది. ఖమ్మం జిల్లా వైరాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ విడత కింది లక్షా 50 వేల రూపాయల నుంచి 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ జరుగుతుంది. దీని వల్ల సుమారు 14 లక్షల మంది రైతుల ప్రయోజనం పొందుతారు. గత నెల 18న మొదటి విడతగా లక్ష రూపాయలలోపు, 30వ తేదీన లక్షన్నర రూపాయలల్లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది.

**(DESK)**

**సీఎం రేవంత్- హైదరాబాద్**

రాష్ట్రంలో పెట్టుబడుల కోసం అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు బృందం ఈ ఉదయం హైదరాబాద్ తిరిగొచ్చారు. ఈ నెల 3న బయల్దేరిన వారిద్దరూ 9వ తేదీ వరకు న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటించి వివిధ సంస్థల అధిపతులతో, పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. ఆ తర్వాత దక్షిణ కొరియా సందర్శించారు. రెండు దేశాలకు చెందిన వాణిజ్య సంస్థలతో పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

**(DESK)**

**ఇళ్ల సర్వే-కిషన్ రెడ్డి**

రాష్ట్రంలోని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లను సమకూర్చే క్రమంలో కేంద్రప్రభుత్వం నిర్వహించే సర్వేలో భాగస్వామ్యం కావాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. గ్రామీణ ప్రాంతాల్లో సొంత ఇళ్లు అవసరమున్న, అర్హులైన పేదకుటుంబాల జాబితాను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలని ఆయన సూచించారు. 2018లో నిర్వహించిన సర్వేలో అప్పటి ప్రభుత్వం భాగస్వామి కాలేదని ఆయన గుర్తు చేశారు. 2016లో ప్రారంభమైన ప్రధానమంత్రి ఆవాస్ యోజన తొలి విడత ఈ ఏడాది మార్చితో ముగిసిందని, 2029 వరకు కొనసాగే రెండో విడతలో 2 కోట్ల పక్కా ఇళ్లు నిర్మించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

**(DESK)**

**GKR-అభివృద్ధి పనులు:**

సికింద్రాబాద్ లోని ముషీరాబాద్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి ప్రారంభించారు. నియోజక వర్గంలో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్, సీసీ రోడ్ పనులను మంత్రి ఈ ఉదయం ప్రారంభించారు. రాజ్య సభ సభ్యులు Dr K లక్ష్మణ్, శాసనసభ్యులు ముఠా గోపాల్ కూడా హాజరయ్యారు. హజర్ గల్లీ, రాంనగర్ గొల్ల నాగులు గల్లీ,

జాంభవి నగర్, బాపూజీ నగర్ శివాలయం మల్లేశన్న గల్లీ లలో స్థానికులకు ఈ ప్రాజెక్టుల వల్ల సదుపాయం కలుగుతుంది.

ఎంఎస్ఎల్

**తిరంగ్ - కిషన్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి కోరారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా.. నాంపల్లిలో తమ ఇంటిపై ఈ ఉదయం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రేపటి వేడుకల వరకు ప్రతి ఒక్కరూ ఈ స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు.

పి.ఎస్

**GALLANTRY AND SERVICE MEDAL :**

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అగ్నిమాపక, హోంగార్డులు, పౌరరక్షణ, నేర సంస్కరణల సేవలకు చెందిన ఒక వెయ్యి 37 మందికి ధైర్యసాహసాలు కనబరిచినందుకు ఇచ్చే పతకాలను, సర్వీస్ పతకాలను ప్రకటించారు. తెలంగాణకు చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య చూపించిన ధైర్యసాహసాలకు గానూ రాష్ట్రపతి పతకానికి ఎంపికయ్యారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినవారికి రాష్ట్రపతి అవార్డ్ లభిస్తుంది. గ్యాలెంటరీ అవార్డులను 213 మందికి ఇవ్వనున్నట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తెలిపింది.

**(NSD)**

**PM- PARTITION REMEMBRANCE DAY:**

మన స్వాతంత్ర్యం తర్వాత జరిగిన దేశ విభజన భయానక పరిస్థితిలను జాతి ఈరోజు గుర్తు చేసుకుంటోంది. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మధ్యమంలో చేసిన ఒక పోస్ట్ లో.. దేశ విభజన సమయంలో అనేకమంది ప్రజలు తీవ్రమైన కష్టాలు పడ్డారని పేర్కొన్నారు. వారి ధైర్యసాహసాలకు ఈరోజు నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. దేశ విభజన ద్వారా

తీవ్రంగా నష్టపోయిన వారు తిరిగి తమ జీవితాలను నిర్మించుకోవడంలో సఫలమయ్యారని నరేంద్ర మోదీ తెలిపారు

**(NSD)**

గాంధీ ఆస్పత్రి

కలకత్తాలో జూనియర్ వైద్యురాలి పై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ హైదరాబాద్ లోని గాంధీ ఆస్పత్రి జూనియర్ వైద్యులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. హాస్పటల్ ప్రధాన కార్యాలయం ముందు బైటాయించారు. బాధిత వైద్యురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధుల్లో ఉన్న వైద్యుల పట్ల ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత మహిళకు న్యాయం జరిగే విధంగా వెంటనే కేసును సిబిఐకి అప్పగించి త్వరితగతిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విధుల్లో ఉన్న వైద్యులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వెల్లడించారు.

PTC

ఆస్పత్రులు-నల్గొండ

నల్గొండ జిల్లాలో ఎంపిక చేసిన ఆస్పత్రులలో రేపటి నుంచి ప్రసవాలతోపాటు, చిన్నపిల్లలకు చికిత్సలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రుల తో పాటు, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు పైలెట్ పద్ధతిన మోడల్ ఆస్పత్రులుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇంటింటి జ్వర సర్వే, కార్పోరేట్ వైద్యసేవలపా ఆయన నిన్న సమీక్ష నిర్వహించారు. ఎల్లుండి నుంచి రోజులపాటు అన్ని మున్సిపాలిటీలు, గ్రామాలలో జ్వర సర్వే నిర్వహించాలని, రోగులకు చికిత్స చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు అందచేయాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులకు, చిన్న పిల్లలకు వైద్యంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.

పీటీసీ....నల్లగొండ

హర్ ఘర్ తీరంగా-CRPF

హైదరాబాద్ లోని చాంద్రాయణగుట్ట CRPF క్యాంపస్ లో హర్ ఘర్ తీరంగా బైక్ ర్యాలీని గ్రూప్ సెంటర్ డైరెక్టర్ జనరల్ ఉదయ భాస్కర్ బిల్లా జెండా ఊపి ప్రారంభించారు. ఫలక్ నుమా, శాలిబండ, చార్మినార్ వరకు సాగిన తీరంగా ర్యాలీ తిరిగి గ్రూప్ సెంటర్ CRPF చేరుకొంది. వివిధ ర్యాంకుల జవాన్లు, అధికారులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయ భాస్కర్ బిల్లా మాట్లాడుతూ, CRPF దేశ భద్రత లో కీలకా పాత్ర పోషిస్తోందనీ, శాం తి భద్రత లను కాపాడటంలో భాగస్వామ్యం ఉందనీ అన్నారు. చార్మినార్ పరిసరాలు ఒక మినీ ఇండియా ల కనిపిస్తుందనీ, అన్నీ వర్గాల ప్రజలూ ఈ ర్యాలీని స్వాగతించారనీ, ఉత్సాహంగా తమ కార్యక్రమాల్లో పాల్గొన్నారనీ చెప్పారు.

---MSL

ఢిల్లీకి కరీంనగర్ విద్యార్థులు

ఢిల్లీలో ఎర్రకోట వద్ద జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కరీంనగర్ జిల్లా వీణవంక మండలం తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. వేణు గోపాల రెడ్డి, 10 వ తరగతి విద్యార్థి బావు శ్రీశాంత్ కు ప్రత్యేక ఆహ్వానం అందింది. రాష్ట్రంలోని 543 PM SHRI పాఠశాలల నుండి ఐదుగురు ఉపాధ్యాయులకు, ఐదుగురు విద్యార్థులకు ఈ అవకాశం దక్కింది.

పీటీసీ...కరీంనగర్

**NMC**

కోల్ కత్తాలో వైద్య విద్యార్థి హత్యాచార నేపథ్యంలో దేశంలోని అన్ని వైద్యకళాశాలలకు జాతీయ వైద్య మండలి మార్గదర్శకాలు జారీ చేసింది. కళాశాలలు, ఆస్పత్రిల్లో భద్రతా విధానం రూపొందించాలని, వైద్యులు, విద్యార్థులకు రక్షణ కల్పించాలని సూచించింది. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే 48 గంటల్లోగా తమకు నివేదించాలని పేర్కొంది. ఈ ఆదేశాలను అన్ని రాష్ట్రాలు విధిగా పాటించాలని కోరింది.

**(DESK)**

**MDS**

రాష్ట్రంలోని దంతకళాశాలల్లో MDS కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి సంబంధించి వెబ్ ఆప్షన్ల నమోదుకు గడువు రేపు సాయంత్రం 3 గంటలకు ముగుస్తుందని కాళోజీ ఆరోగ్యవిజ్ఞాన విశ్వవిద్యాలయం తెలిపింది. ఇతర వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ ను సందర్శించవచ్చు.

**(DESK)**